

కొండాపురంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



వావిలాలలో ఎర్రబెల్లికి మద్దతు తెలుపుతున్న ప్రజలు



రెడ్యాల గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

# కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలే..

- సీఎం కేసీఆర్ పాలనలోనే సమగ్రాభివృద్ధి
- సంక్షేమ పథకాలందిస్తున్న బీఆర్‌ఎస్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలి
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి

పాలకుర్తి రూరల్, నవంబర్ 17: 'కాంగ్రెస్ పాలనలో రైతులు నానా కష్టాలు పడ్డారు.. కరెంట్ సక్రమంగా రాక పంటలకు నీరందించలేక నష్టపోయారు.. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని టీ-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు..' అని బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఎన్నికలు సమీపించడంతో రేవంత్‌రెడ్డి బ్రోకర్ మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పాలకుర్తి మండలం వావిలాల, కొండాపురం, దర్దేపల్లి, వల్మిడి, మంచుప్పుల, చెన్నూరు, విస్నూరు, దళిత కాలనీ, లక్ష్మీనారాయణపురంలో మంత్రి ఎర్రబెల్లి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రోడ్డు షోలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు. ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లు కోలాటాలు, బోనాలతో ఎర్రబెల్లికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. గొల్ల కురుమలు గొర్రెపిల్ల, గొంగడితో సత్కరించగా, గీత కార్మికులు ఎర్రబెల్లికి కల్లు రుచి చూపించారు. రేలారే గంగ, జానపద గాయని కనకవ్వ పాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఏం జరిగింది.. కాంగ్రెస్ 60 ఏళ్ల పాలనలో ఏం చేసిందని ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ నేతలు ఆబద్ధాలు చెప్పడంలో మొనగాళ్లని, వారి మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నారని, వ్యవసాయదారులకు రైతుబంధు, రైతుబీమా, ఆసరా పథకంలో వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇస్తున్నారని వివరించారు. ఆడబిడ్డల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశ పెట్టామని ఎర్రబెల్లి తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతు బంధు పథకం అమలు కాదని, 24 గంటల కరంటు కాస్తా మూడు గంటలు అవుతుందన్నారు. టీ-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బ్రోకర్ మాటలు మాట్లాడుతూ మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్నారని మండిపడ్డారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామానికి 100 ఇళ్లను మం జూరు చేస్తానన్నారు. ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి భా రీ మెజారిటీతో గెలిపించాలని ఎర్రబెల్లి ప్రజలను కోరారు.

**ప్రజల మధ్య లేనివారికి ఓటేయొద్దు..**

ఇవాళ ఇక్కడ.. రేపు ఎక్కడో తెలియని వాళ్లకు ఓటు వేయొద్దని మంత్రి ఎర్రబెల్లి ప్రజలను కోరారు. ప్రజల కోసమ పనిచేసే తాను అందరి కష్టసుఖాల్లో భాగస్వాములవుతున్నానని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా చెప్పుకునే వారికి ఈ ప్రాంతంపై కనీస అవగాహన ఉందా అని ప్రశ్నించారు. డబ్బులతో ఓటర్లను మభ్యపెట్టి యత్నిస్తున్నారని, ఈ ఎన్నికల్లో ఓడిపోతే ఆమెరికాకు తిరిగి వెళ్లడం ఖాయమన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి చేస్తున్న తనను, తెలంగాణ రూపురేఖలు మార్చిన బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలువాలని కోరారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేసిన మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**ఎర్రబెల్లిని గెలిపించాలి :ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి**

టీ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దగాకోరు మాటలతో తనను మోసం చేశాడని ఇటీవలే బీఆర్‌ఎస్‌లో చేరిన ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి తనకు టికెట్ ఇస్తానని చెప్పి ఝూన్సీరెడ్డికి అమ్ముకున్నాడని ఆరోపించారు. త్వరలోనే రేవంత్‌రెడ్డి నిజస్వరూపాన్ని, ఝూన్సీరెడ్డి మోసాలను ప్రజలకు వెల్లడిస్తానని చెప్పారు. అభివృద్ధి కాముకుడైన దయాకర్‌రావును గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, సర్పంచ్‌లు గంట పద్మాభాస్కర్, మంగ భాగ్యమ్మ, ఇమ్మడి ప్రకాశ్, బొమ్మగాని కొమురయ్య, కత్తి సైదులు, పుస్కూరి పార్వతి రాజేశ్వర్‌రావు, నకీర్త యాకయ్య, బుర్క కుమార్, మల్యాల సరిత పరశురాములు, ఎంపీటీసీలు నల్లపు మౌనికా ఆశోక్, గుగులోత్ వసంత, లావుడ్యా లలిత దేవేందర్, మంద వీరలక్ష్మి సోమయ్య, తాళ్ల సోమనారాయణ, పుస్కూరి కళింగరావు, మాటూరి యాకయ్య, బెల్లి సోమ య్య, బీఆర్‌ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు జలగం ఆంజ య్య, ఆనపర్తి శాంతయ్య, పోశాల వెంకన్న, సంపత్ శ్రీపాల్‌రెడ్డి, ధరావత్‌బాలునాయక్, బానోత్ మహేందర్, వనమాల సోమనాథం, కారుపోతుల వెంకటయ్య, కారుపోతుల వేణు, ఎండీ నాసర్, ఎండీ ఆఫ్రోజ్, అరూరి పరశురాములు, గుండెవెని శ్రీకాంత్, బొడిగే ప్రదీప్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, భూమ రంగయ్య, గిరగాని సమ్మయ్య, తాడేం రవి, ముత్తినేని కర్ణాకర్, దరావత్ యాకూబ్, జలగం సోమనర్సయ్య, ఘనపురం సురేశ్, నిమ్మల అనిల్, కోడెం సాయిరాం, వాసునాయక్, మేరుగు పెద్దాపురం, అడ్డూరి మాధవరావు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలను కొనితెచ్చుకోవడమే..
- ఎవరెన్ని చేసినా గెలుపు బీఆర్‌ఎస్‌దే..
- మంత్రి సత్యవతిరాథోడ్
- సంక్షేమ పథకాలపై తండాల్లో చర్చ జరగాలి
- ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత
- బీఆర్‌ఎస్‌తోనే పేదల కష్టాలు దూరం
- మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 17 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాలు, తండాల్లో చేసిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించాలని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. శుక్రవారం ఆమె ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో కలిసి మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామం, సికింద్రాబాద్ తండా గ్రామ పంచాయతీల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలకు మంత్రి సత్యవతి, ఎంపీ కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికలు రాంగనే తండాలకు అనేక పార్టీలు వస్తాయని, ప్రజలు మాత్రం పేదలకు అండగా ఉన్నదెవరో గుర్తించి ఓటు వేయాలన్నారు. గతంలో 50 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తండాలను ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, నిరుపేదలను అసలే పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాతే తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేశారని అన్నారు. సీఎం కేసీఆర్ ఎంతో కష్టపడి 24 గంటల ఉచిత కరెంట్‌ను తీసుకొస్తే, కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు చాలంటూ అహంకారంగా మాట్లాడుతున్నాడని, రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెస్ విధానాలు రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ఉన్నాయని, ఆ పార్టీకి ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు రావడం ఖాయమన్నారు. మహిళలను అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే సీఎం కేసీఆర్ అన్నపూర్ణ అనే కొత్త పథకానికి శ్రీకారం చుట్టనున్నారని అన్నారు. ఎంపీ కవిత మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదల కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలను తీసుకొచ్చారని అన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి, వృద్ధులకు ఆసరా పింఛన్, దళితుల అభ్యున్నతికి దళిత బంధు వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. గత పాలకులు తండాల్లో రోడ్లు అధ్వానంగా ఉండేవని, సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాతే ప్రతి తండాకు రోడ్డు వేశామన్నారు. బిడ్డ కడుపులో పడినప్పటి నుంచి పెరిగి పెద్దయ్యే వరకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పేదల కష్టాలు తీర్చిన బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు నేడు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఎన్నికల సమయంలో అనేక పార్టీలు తిరుగుతాయని, ప్రజ లు మోసపోకుండా అభివృద్ధి చేసిన పార్టీకే ఓటు వేయాలన్నారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రియాంక, కేసన్ రెడ్డి, నాయిని రంజిత్, తేళ్ల శ్రీను, అశోక్‌నాయక్, ఆవుల వెంకన్న, మందుల రఘు, నర్సింగ్ వెంకన్న, షరీఫ్, రామచంద్రు, బాలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి..**

కేసముద్రం, నవంబర్17 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కల్యాణలక్ష్మి, 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా, రూ.15లక్షల పరిమితితో ఆరోగ్య బీమా, రూ.400 గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో మాచర్ల వెంకన్న, కాసాని రాజు, గంద్రకోటి రాజు, బండారి శ్రీకాంత్, బాద శ్రీనివాస్, చిర్ర శ్రీధర్‌గౌడ్, బండారి అజయ్‌తోపాటు మరో 30 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఘనపారపు రమేశ్, పెద్దగాని వెంకటేశ్వర్లు, టేకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీతక్కది ప్రచార ఆర్భాటమే..

- కాంగ్రెస్ గెలుస్తుందన్న గ్యారెంటీ లేదు
- గిరిజనేతరులకు పట్టాలు ఇప్పించేది బీఆర్‌ఎస్సే..
- లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి జలాలు
- కొత్తగూడ, ఓటాయి ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యవతి రాథోడ్

కొత్తగూడ, నవంబర్ 17: ఎమ్మెల్యే సీతక్క ప్రచార ఆర్భాటం తప్ప ములుగుకు చేసిందేమి లేదని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం కొత్తగూడ మండలం గుడి తండా, తిమ్మాపురం, గుండంపల్లి, మోకాళ్లపల్లి, ఎంచగూడెం, సాధిరెడ్డిపల్లి, పొగుళ్లపల్లి గ్రామాల్లో ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతితో కలిసి మంత్రి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో ఓట్లు అడుగుతున్నారని, ఆ పార్టీ గెలుస్తుందనే గ్యారంటీనే లేదన్నారు. ఒకవేళ వారు గెలిచినా కలిసుంటారనే నమ్మకం గానీ, సీఎం అభ్యర్థి ఎవరనే గ్యారంటీ లేదన్నారు. ఎన్నికల్లో నాగజ్యోతి విజయం సాధించగానే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి జలాలను తెప్పించి గంగారం, కొత్తగూడ మండలాలను సస్యశ్యామలం చేస్తానన్నారు. కేవలం మూడు గంటల్లో ఎకరం భూమి పారుతుందని టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. 24గంటల కరెంట్ కావాలా? మూడు గంటల కరెంట్ కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. రాబోయేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించి ములుగులో అభివృద్ధి బాటలు వేయాలని సూచించారు. నాగజ్యోతి మాట్లాడుతూ 20 ఏళ్లు రాజకీయంలో ఉన్న సీతక్క తన అత్త గారి ఊరైన మొండ్రాయిగూడెంలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని సవాల్ విసిరారు. ప్రచారంలో టీఎస్ రోడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, దివంగత మంత్రి చందులాల్ తనయుడు అజ్మీరా ధరంసింగ్, పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మన బోయిన వేణు పాల్గొన్నారు.



కొత్తగూడ మండలంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి, చిత్రంలో ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

